అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు : 04

- టిడిపి, వైసిపి మధ్య సవాళ్ల పర్వం
- ఎర్రవంకను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
- ఆక్రమణలను బహిర్గతం చేయాలని పెద్దారెడ్డికి సవాల్ విసిరిన మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిలో ఎర్రవంక వివాదం

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న టిడిపి కౌన్సిలర్లు , కేతిరెడ్డి రామిరెడ్డి విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తాడిపత్రిలోని టిటిడి కల్యాణమండపం వద్ద ప్రారంభమయ్యే ఎర్రవంక కాలువ ఆక్రమణకు గురైందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు ఇచ్చిన నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆయన ఎర్రవంక కాలువ వద్దకు వచ్చి ఎవరు ఆక్రమించారు, ఎక్కడ ఆక్రమణకు గురైందో పెద్దారెడ్డి నిరూపించాలని డిమాండ్ చేశారు. పెద్దారెడ్డి స్పందించకపోవడంతో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కలిసి మంగళవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసి, అనంతరం పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి వినతిపత్రం అందచేసి రామిరెడ్డి విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి నిరసన కార్యక్రమం చేస్తున్న టిడిపి కౌన్సిలర్ల వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. తాడిపత్రిలో ఎర్రకాలువ ఆక్రమణకు గురైందని పెద్దారెడ్డి ఆరోపణలు చేశారని ఎవరు ఆక్రమించారో చెబితే అక్రమాలు తొలగించడానికి తాను సిద్ధంగా ఉన్నానని జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దారెడ్డి పూర్తి విషయం తెలుసుకుని మాట్లాడాలని ఆయన పేర్కొన్నారు. తహశీల్దార్ సోమశేఖర్ టిడిపి శ్రేణులు చేస్తున్న దీక్షా శిబిరం వద్దకు చేరుకుని నాలుగు రోజుల్లో కలెక్టర్‌కు నివేదిక పంపి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

నన్ను గెలకొద్దు..ప్రశాంతంగా ఉన్నా..

- బంధువుల ఇంటికి వెళ్తే తప్పా..! - త్వరలో అక్రమాలన్నీ బయట పెడతా
- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపై మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ధ్వజం - కూటమి నేతల్లో చిచ్చు

అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

నేను ప్రశాంతంగా ఉన్నా.. నా పని నేను చేసుకునిపోతున్నా నన్ను గెలకొద్దు, మీ సోషల్ మీడియా ద్వారా అడ్డు అదుపు లేకుండా నాపై దుష్ప్రచారం చేయిస్తున్నారంటూ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రత్యక్షంగా పరోక్షంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపై ధ్వజమెత్తారు. అనవసరంగా చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని ఆపకపోతే అన్ని ఆధారాలతో త్వరలో ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లాను, మళ్లీ తీసుకెళ్తానని కాపు రామచంద్రారెడ్డి ఆక్రోశం వెల్లగక్కాడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఇపార్టీలు ఉన్నాయి. రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన టిడిపి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపై అదే నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ఆరోపణలు చేయడంతో కూటమి నేతల మధ్య చిచ్చు రేగినట్లైంది. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆరోపణలపై ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పందిస్తారా లేదా అన్నది వేచిచూడాలి. గతంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బిజెబిలో ఓడుంటూనే కాపు రాంద్రారెడ్డి ప్రత్యేకంగా విలేకర్ల సమావేశ్నాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుపై ఆరోపణలు చేసినప్పటికీ అప్పట్లో స్పందించ లేదు. ఆ ఆరోపణలు నివన్న రీతిలో కకాలావ స్పందించలేదు. ఇప్పుడు కాపు ఆరోపణలకు కాలవ స్పందిస్తారా లేదా అన్నది ఎ చే చి చూడాల్సిందే. అనంతపురంలో మంగళవారం ఓ లాడ్జిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఏమి మాట్లాడారంటే... రాయదుర్గం నియోజకవర్గం గుమ్మఘట్ట మండలం ఎర్రంపల్లిలో బంధువుల ఇంటికి నేను వెళ్లాను, నేను అక్కడికి వెళ్లి వచ్చిన మరుసటి రోజే నా బంధువుల ఇంటిపై టిడిపి మద్దతు దారులు దాడి చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేను బళ్లారిలో ఉంటే బాధితులు ఫోన్ చేసి మీరు మా ఇంటికి వచ్చి పోవడం వల్లే దాడులు చేసినట్లు చెప్పారని చెప్పడంతో నేను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించినట్లు ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ఒక దిన పత్రికకు చెందిన పాత్రికేయుడు సంబంధిత ఛానెల్‌లో తనపై దుష్ప్రచారం చేస్తూ వార్త కథనం ఇవ్వడం, టీడీపీ సోషల్ మీడియా, దానినిన ట్రోల్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఒక విలేకరి తనపై పని కట్టుకుని పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారని, వైసిపి వారితో కలియ తిరుగుతున్నారని త్వరలో వైసిపిలోకి వెళ్లాడని ఏదో ఒకటి సోషల్ మీడియాలో బదనాం చేయిస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నేను బిజెపిలో ఉన్నానని బిజెపి బలోపేతమే ధ్యేయంగా పని చేస్తున్నానని బిజెపి ఆశయాలు, లక్ష్యాల కోసం పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రాయదుర్గం నియోజకవర్గంలో అసంతృప్తితో ఉన్న వైసిపి కార్యకర్తలను బిజెపిలోకి చేర్చుకుంటూ నేను పార్టీని బలోపేతం చేస్తుంటే నాపై నింధలేంటి అని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉన్నాయి. వైసిపి ప్రతిపక్షంలో ఉంది. ప్రతిపక్షాన్ని తగ్గించి కూటమిని బలోపేతం చేస్తుంటే తరచూ అనవసరంగా తనను విభాగాల్లోకి లాగి టిడిపి సోషల్ మీడియా ద్వారా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఒక విలేకరి వెనకుండి చేయిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గతంలో రాయదుర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా మనిషి కాంగ్రెస్, మనసు బళ్లారి బిజెపిలో ఉందంటూ అప్పట్లో ఇదే టిడిపి నాయకులు వెనకుండి వార్తలు రాయించారని, ఇప్పుడు మనిషి బిజెపిలో ఉన్నాడు, మనసు వైసిపిలో ఉందనే రీతిలో సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. రాయదుర్గం నియోజకవర్గం నేమకల్లులో కాంతరావు అనే వ్యక్తి అక్రమంగా క్వారీలు ఎలా నడుపుతున్నాడు, ఆ క్వారీల వెనుక ఎవరున్నారు, ఎవరు ప్రారంభోత్సవం చేశారని ప్రజలకు తెలుసన్నారు. వారు చేసే దొంగ వ్యవహారాలు ఎన్నో ఉన్నాయని, అనవసరంగా నన్ను గెలకవద్దని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు విజ్ఞప్తి చేశారు.

సేవలను గుర్తించి ఎమ్మెల్యే రాజుకు జిల్లా అధ్యక్ష పీఠం

మడకశిర టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో వడిదుడుకులను ఎదురొడ్డి తనపై ఎన్నో అక్రమ కేసులు పెట్టిన భయం అనేది ఎరుగక తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పోరాడిన పోరాటయోధుడు సింహగిరి సింహబలుడు పార్టీ గెలుపు కోసం నిద్రాహారాలు మాని నిరసనలు చేపట్టిన ఎమ్మెల్యే రాజు సేవలను గుర్తించి రాజుకు జిల్లా అధ్యక్ష పీఠం దక్కడంతో మడకశిర నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రాజుకు ప్రజలు ఆశీర్వదిస్తూ, నాయకులు కార్యకర్తలు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యుడు ఎమ్మెస్ రాజుకు జిల్లా అధ్యక్ష పీఠం ఎమ్మెస్ రాజుకి ఖరారుఅయినది. హిందూపురం పార్లమెంట్ పరిధిలో సత్య సాయి జిల్లా అధ్యక్షస్థానం ఎస్సీ,ఓసివర్గాల్లో కేటాయించాలని అధిష్టానం భావించి నట్లు తెలుస్తుంది. అయితే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెస్ రాజు అయితే జిల్లాలో పార్టీబలోపేతానికి దోహదపడతారు అన్న సంకల్పంతోనూ అందులోనూ. ఎమ్మెల్యేలు కాని వారికి బాధ్యతలు అప్పగిస్తే కొంత వ్యయ ప్రయాసలతో పూర్తిస్థాయిలో న్యాయం చేయలేరన్న భావనతో , ఎమ్మెల్యేలు అయితేనే వ్యయప్రయాసాలైనా పార్టీ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తా రన్న సంకల్ప ంతో అధిష్టానం సైతం ఎమ్మెస్ రాజు వైపు మొగ్గుచూసినట్లు ఆ పార్టీ వర్గాల వారు పేర్కొంటున్నారు. ఎమ్మెస్ రాజు గతంలోనూ రాష్ట్రస్థా యిలో ఆనాటి వైకాపా పార్టీపై సమర్థంగా పోరాటం చేయడంతో ఎమ్మెస్ రాజు సేవలని ఉపయోగించుకోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది . అనంతరం అనతి కాలం లోనే విజయం సాధిం చడంతోపాటు. ప్రస్తుతం జిల్లాలోనే అనేక కార్యక్ర మాలను ముందుకు తీసుకు వెళ్తున్నారు. తొలిసారిగా జిల్లాలోని మడకశిర ప్రాంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబును తీసుకో రావడమే కాకుండా అనేక వరాలు పొంది వాటి సాధన దిశగా అడుగులు వేస్తూ జిల్లాలోనే ముందున్న విష ్యాన్ని అధిష్టానం గుర్తించిన నేపథ్యంలో ఎమ్మెస్ రాజుకే అధిష్టానం ఖరా రు చేసిందని చెప్పవచ్చు. జిల్లాలో ఉన్న ఎమ్మె ల్యేలలో ఒక్క బాలకృష్ణ, కందికుంట వెంకటప్రసాద్ మినహా అందరూ తొలిసారిగా ఎంపికైన ఎమ్మెల్యే ల కావడం. అందులోనూ ఎమ్మెస్ రాజు, అధిష్టానంతో సత్సంబంధాలు కలిగి ఉండ డమే కాకుండా రాష్ట్రస్థాయిలో వైకాపా పార్టీతో అనేక పోరాటాలు చేసిన నేపథ్యంలో అతని సమర్థతపై జిల్లా అధిష్టానం గుర్తించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అందులోనూ జిల్లా ఎమ్మెల్యేలతో సత్సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో కూడా అందరితో కలిసి పార్టీని విజయతీరాలకు తీసుకెళ్తా రన్న నమ్మకంతో ఎమ్మెస్ రాజుకే జిల్లా పగ్గాలు ఖరారు అయిందని చెప్పవచ్చు.

ఐటీ రంగంలో చంద్రబాబుకు సాటిలేరు ఎవ్వరూ

ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి

ఆశా వర్కర్లకు ఫోన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఐటీ రంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎవరు సాటిరారని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తి నియోజవర్గంలోని 451 మంది అంగన్వాడి కార్యకర్తలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5జి మొబైల్ ఫోన్లను లను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె మాట్లాడుతూ నూ తన టెక్నాలజీ వినియోగంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోనే ఎంతో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రం లో అంగన్వాడీలు కూడా ఐటీ వినియోగంలో ఎంతో ముందంజలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల కోసం రూ.12 వేలు విలువ చేసే 5జి మొబైల్ ఫోన్లను అందించి నూతన సాంకేతిక విధానాలతో మహిళ శిశు సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. అలాగే పుట్ట పర్తి నియోజక వర్గంలో అంగన్వాడీలకు క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్య మంత్రి ద్వారా అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ంలో ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల పక్ష పాతి అని కొనియాడారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వా డీలకు పెద్దపీట వేశారన్నారు. గత వైసిపి పాలనలో అంగన్వాడీలకు ఎలాం టి న్యాయం జరగలేదని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అధికారంలోకి రాగానే అంగ న్వాడీలకు రూ .11500 వేతనా న్ని పెంచారని పేర్కొన్నారు. అలాగే మినీ హెల్పర్ల నుంచి అప్గ్రేడ్ అయిన 88 మందికి పదోన్నతి పత్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి, ఐసిడిఎస్ పిడి ప్రమీల చేతుల మీదుగా అంగన్వాడి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్ర సాద్, కూటమి పార్టీల నాయకులు జిల్లా, అంగనవాడి సూపర్వై జర్లు, కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

- ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు - భాగవతులకు కళాకారుల పెన్షన్లు ఇవ్వాలి - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

యల్లనూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మాట్లాడుతున్న తులసిరెడ్డి

భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని, ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలని, భాగవతులకు ప్రభుత్వం కళాకారుల పెన్షన్ ఇవ్వాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో భాగవత పఠన, శ్రవణ, జ్ఞాన యజ్ఞం జరిగింది. ఈ కార్యక్రమానికి చిన్న సుబ్బయ్య భాగవతులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ పరిస్థితుల్లో ఆధ్యాత్మిక క్షేత్రాలు, ఆధ్యాత్మిక సమావేశాలు, ఆధ్యాత్మికవేత్తలతో సమాలోచనలు ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. రామాయణం, మహాభారతం, మహా భాగవతం ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సమాజానికి నిత్య చైతన్య దిక్సూచికలని తులసిరెడ్డి కొనియాడారు. రామాయణం ఒక ఆదర్శశాస్త్రం. మహాభారతం ధర్మార్థ కామ మోక్షాలను వివరించే ధర్మశాస్త్రం, నీతిశాస్త్రం. మహాభాగవతం మోక్ష శాస్త్రం అని తులసిరెడ్డి పేర్కొన్నారు. భాగవతాన్ని భక్తితో పఠించినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. 1969లో స్వర్గీయ జయరామిరెడ్డి, కులాయప్పచౌదరి భాగవత సమాజాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అనేకమంది భాగవతులు ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో, భాగవత సప్తాహ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రశాంత కిరణాలను సమాజంలో ప్రసరింప చేస్తున్నారన్నారు. కళాకారులకు పెన్షన్లు ఇస్తున్నట్లుగానే ప్రభుత్వం భాగవత కళాకారులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగవత సమాజం మీడియా ఇన్‌చార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, అధ్యక్షులు రామకంచిరెడ్డి, ఉపాధ్యక్షులు నరేంద్రనాయుడు, వెంకట్‌నాయుడు, మార్గదర్శి రాఘవరెడ్డి, సుబ్బిరెడ్డి, పెద్దారెడ్డి, బాలవుల్లయ్య, వెంకటరామిరెడ్డి, సుధాకర్‌నాయుడు, రామచంద్రయ్య, అర్చకులు శేషగిరిరావు, విష్ణు, భాగవతులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

సంచి నిజం...! తూకం మోసం..!

- వ్యాపారుల దగా నుండి రైతన్న మేలుకో.. - తూకం నిజం తెలుసుకో వినియోగదారుడా..



రిమోట్ తో పది కిలోల రాయి 750 గ్రాముల చూపుతున్న దృశ్యం..

ఫర్టిలైజర్స్ దుకాణంలో 50 కేజీల ఎరువులు బస్తా 46 కేజీల చూపుతున్న వైనం

ధర్మవరం రూరల్ డిసెంబర్ 16 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తూచా తప్పకుండా వాటి నాణ్యత తో పాటు ఖచ్చితమైన తూకంతో పాటు కొనుగోలు చేసిన వాటికి రసీదు పొందవలసిన బాధ్యత ప్రజలపై ఉందని చెబుతున్నారు. వ్యాపారులు కూడా మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మరొకవైపు హెచ్చరిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పాలకులు, ఉన్నతాధికారులు మాటలు పెడచెవిన పెట్టి తూకాల్లో మోసాలు చేస్తూ వ్యాపారులు దగా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ తూనీకుల కొలతల ఇన్స్పెక్టర్ రవిశంకర్ తనిఖీల్లో నిజా నిజాలు వెలుగు చూశాయి. .. సంచి నిజం... తూకం మోసం.. తక్కెడ ద్వారా కూరగాయలు ఇతర ఆహార వస్తువులు, రైతుల నుంచి పండించిన ధాన్యపు గింజలను త్రాసు ద్వారా కొనుగోలు చేసేవారు. రాళ్లకు సీసం, త్రాచుకు చింతపండు, అయస్కాంతం అతికించి తక్కువ తూనికలో మోసం చేసే పరిస్థితి గతంలో ఉండేది. కాలక్రమేనా ప్రపంచం సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న పరిణామాల్లో భాగంగా కంప్యూటర్ త్రాసులు అందుబాటులోకి వచ్చాయి. వినియోగదారులకు మోసం లేకుండా పక్కాగా తూకం వేస్తారని ఆశించారు. కానీ ఇక్కడే అసలు మోసం మొదలైంది. సాంకేతిక త్రాసులో అంకెలు పక్కాగా పడుతాయి. కానీ వాటిని రిమోట్ ద్వారా గారడీ చేస్తూ రైతులను, వినియోగదారులను వ్యాపారులు పక్కాగా మోసం చేస్తున్నారు. .. ఎలా మోసం చేస్తున్నారంటే.. ఇటీవల ధర్మవరం పట్టణంలో తూనీకుల కొలతల అధికారి రవిశంకర్ దాదాపు 15 గుజిరి వ్యాపారుల వద్ద వినియోగిస్తున్న కంప్యూటర్ త్రాసులను పరిశీలించారు. కంప్యూటర్ క్లాస్ లోపల షిప్పును ఏర్పాటు చేశారు. ముందు వైపు 6 అంకెలు కనిపించకుండా ఎల్ అనే అంకెపై చిన్నగా ప్లాస్టర్ వేశారు. జేబులో రిమోట్ ఉంచుకుని రైతులు, ఇతరులు తెచ్చిన వస్తువులను కంప్యూటర్స్ పై ఉంచి రిమోట్ వత్తడంతో పది కిలోల బరువు ఉన్న వస్తువులు కేవలం 7 కిలోలే ఉన్నట్లు అంకెలు కనిపిస్తాయి. ఈ విధంగా వ్యాపారులు మోసం చేస్తూ వినియోగదారులను దగా చేస్తున్నారు. వీటిని గమనించి ప్రతి వ్యాపార వద్ద పక్కాగా తూకం వేయాలని నిలదీయాల్సిన బాధ్యత వినియోగదారులపై ఉంది. .. సంచి పై 26 కేజీలు బియ్యం... తూకం 25 కిలోలు.. ధర్మవరం పట్టణంలో ఒక దుకాణంలో బియ్యం వ్యాపారి వద్ద బిర్యాని బియ్యం బస్తాలు తూకం వేయగా.. అందులో 25 కిలోలు బియ్యం ఉన్నాయి. కానీ సంచి పై 26 కిలోలు బియ్యం ఉన్నట్లు స్టిక్కర్ అంటించారు. దీంతో వినియోగదారుడు కిలో బియ్యానికి వృధాగా లెక్క చెల్లించాల్సిన వస్తుంది. ఇలాంటి పసిగట్టి నిలదీయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది... రైతన్నా... తెలుసుకో... పట్టణంలో ఒక ఎరువుల దుకాణంలో ఫర్టిలైజర్ మందును తూకం వేయగా 50 కిలోల బస్తాకు బదులుగా 49. 80 గ్రాములు, మిగతా 3 లో...

మహిళా టీచర్స్ పోటీల్లో అనంతపురం రూరల్‌కు జిల్లా ట్రోఫీ

- ఫైనల్‌లో అనంతపురం, శింగనమల జట్ల మద్య ఆసక్తి కరంగా పోటీలు

ఫైనల్ త్రోబాల్ పోటీల్లో గెలుపొందిన అనంతపురం మహిళా టీచర్ల టీం ఇదే

అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో మహిళా టీచర్ల జట్లకు త్రోబాల్ పోటీలు ఆసక్తి కరంగా సాగాయి. గత కొద్ది రోజులుగా వివిధ మండలాల మధ్య పోటీలు జరిగాయి. మంగళవారం కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహిళా టీచర్ల జట్ల మద్య మహిళా టీచర్లకు సంబంధించి శింగనమల మండలం జట్టు, అనంతపురం రూరల్, అర్బన్, టీచర్ల జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఆసక్తి కరంగా సాగింది. ఈ పోటీల్లో అనంతపురం జట్టు శింగనమల జట్టుపై గెలుపొంది జిల్లా ట్రోఫీని గెలుచుకుంది. అంతకు ముందు శింగనమల మండలం, తాడిపత్రి మండలం మహిళా టీచర్ల జట్ల మధ్య జరిగిన త్రోబాల్ పోటీల్లో శింగనమల గెలిచింది. అలలాగే అనంతపురం, రాప్తాడు మండలాల మహిళా టీచర్ల జట్ల మద్య జరిగిన త్రోబాల్ పోటీల్లో అనంతపురం గెలిచింది. సెమిఫైనల్స్‌లో గెలుపొందిన శింగనమల, అనంతపురం జట్ల మద్య ఫైనల్ పోటీల్లో అనంతపురం గెలవడం గమనార్హం. అనంతపురం రూరల్ మండలం, అనంతపురం అర్బన్, స్కూళ్లలో పని చేసే మహిళా టీచర్లు జట్టుగా ఉన్నారు. అనంతపురం జట్టుకు గెట్టెటన్‌గా మల, కోచ్‌గా జ్యోతి వ్యవహరించారు. పిఇటి ప్రమీళ తదిత పిఇటి టీచర్లు సహాయ సహకారాలు అందించారు. కాగా త్రోబాల్ పోటీల్లో గెలుపొందిన అనంతపుతరం జిల్లా జట్టుగా ఉన్న టీం మిగతా జిల్లాల జట్లతో పోటీ పడాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇదే తరహాలో మహిళా టీచర్లకు త్రోబాల్ పోటీలు నిర్వహించగా పురుష టీచర్లకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో అనంతపురం జిల్లాకుఉ సంబంధించి వివిధ మండలాల జట్ల మద్య పోటీ జరగగా ఫైనల్‌లో అనంతపురం రూరల్ జట్టు గెలిచి ఫైనల్‌కు వచ్చింది. క్రికెట్‌లో కూడా ఫైనల్‌కు వచ్చినన అనంతపురం జట్టు మిగతా జిల్లాల జట్లతో పోటీ పడనుంది. ఇదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో కూడా టీచర్లకు త్రోబాల్ పోటీలు, క్రికెట్ పోటీలు జరిగాయి. టీచర్లలో ఉత్సాహాన్ని నింపేందుకు ఈ పోటీలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రాష్ట్రస్థాయి పోటీల్లో చివరకు విజతలుగా ఎవరుంటారన్నది వేచి చూడాలి.

కోచ్‌లు, పిఇటిలతో గెలుపొందిన టీచర్ల టీం

02ATP27_02ATP27.qxd 16-12-2025 PM 10:30 Page 1

సబ్ జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జీ

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్16, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ రాజశేఖర్

కళ్యాణదుర్గం పట్టణంలోని సబ్ జైలును అనంతపురం జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ రాజశేఖర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి ఆహారం,వైద్య వసతులు, మంచినీరు ఇతర సదుపాయాలు సరిగా అందుతున్నాయా అని ఆరా తీశారు.సబ్ జైలులో వసతులను, ఖైదీలకు వండిన ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వారు ఏ కేసుల్లో జైలులో ఉన్నారన్న వివరాలను ఆయన తెలుసుకున్నారు. స్వతహాగా న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్థోమత లేనివారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 21 సంవత్సరాలలోపు బాల నేరస్థులు ఉన్నచో వివరాలను కళ్యాణదుర్గం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ కు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న న్యాయవాదులు దాదా ఖలందర్, ముత్యాలప్ప, సబ్ జైల్ హెడ్వార్డ్ రవి ,అనంతపురం , కళ్యాణదుర్గం కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లో చిన్నారుల ముస్తాబు కార్యక్రమం

కంబదూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త

చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న సిడిపిఓ పద్మావతి

కంబదూరు మండల కేంద్రంలోని 8 వ అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో చిన్నారులకు ముస్తాబు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులను కొత్త దుస్తులతో ముస్తాబు చేసి కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారుకు పౌష్టికాహార పదార్థాలను పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత, పోకాహారం ప్రాముఖ్యతపై చిన్నారుల తల్లిదండ్రులకు ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. సిడిపిఓ మాట్లాడుతూ చిన్నారుల శారీరక ,మానసిక వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్తలు నిర్మలమ్మ, మరియమ్మ చిట్టెమ్మ ,ఫరీదా, మల్లిక ,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పిల్లలపల్లి పి.ఇ.టి జగన్ మోహన్ రెడ్డి ప్రభంజనం

మెడల్స్‌ను చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఈ నెల 1314 లో తేదీలలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల లో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అట్లెటిక్స్ పోటీలనందు బ్రహ్మసముద్రం మండలం పిల్లల పల్లి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పి. ఈటి గా విధులు నిర్వహిస్తున్న శ్రీ టి.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, డిస్కస్ త్రో మరియు 4100 మీటర్ల రిలే పోటీలు అన్నింటిలోను ప్రథమ స్థానం పొంది రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పి.ఇ.టి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారిని ప్రధానోపాధ్యాయులు కె.బసవరాజు గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ ప్రజలు అభినందించారు.

శెట్టూరు మండలం విద్యుత్ సమస్యల పై చీఫ్ జనరల్ మేనేజర్ ఉమాపతి పర్యవేక్షణ..

- విద్యుత్ లైన్ మ్యాన్ ల పనితీరులో తీవ్ర అసంతృప్తి చెందిన సీజీయం
- రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండాలని విద్యుత్ సిబ్బందిపై సీజీయం మండిపాటు

విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న సీజీయం ఉమాపతి

శెట్టూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా విద్యుత్ సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని రైతులు ప్రజలు అభిప్రాయ సేకరణలో భాగంగా ప్రభుత్వం నుండి ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందుతున్నాయా లేదా అని ప్రత్యేకంగా ప్రత్యేక సీయండి ఫోన్ఇన్ కార్యక్రమంలో మండల పరిధిలోని ఐదుకల్లు గ్రామంలోవిద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారిలో ఉన్న విద్యుత్ స్తంభం శిథిలావస్థలో ఉన్నదని సమస్యను పరిష్కరించమని ఆగ్రామనికి చెందిన లింగప్ప పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని సీయండి ఫోన్ఇన్ కార్యక్రమంలో పిర్యాదు చేసారని ప్రజా అభిప్రాయ సేకరణలో కూడా ప్రజా వ్యతిరేకత ఎక్కువశాతం ఉన్నదని అలాగే ఇటీవల మండలంలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై కూడా ఆరాతీశారు.ప్రధానంగా విద్యుత్ లైన్‌మ్యాన్‌లు సక్రమంగా విధులు నిర్వర్తించక లైన్ మ్యాన్ ల నిర్లక్ష్యమే ఇందుకు కారణం అని విద్యుత్ సిబ్బంది పై ఆయన మండిపడ్డారు.ఇదే తీరుకొనసాగితే చర్యలు తీసుకోకతప్పదన్నారు. ఇప్పటికైనా ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సిబ్బందిని హెచ్చరించారు.అనంతరం మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లో ఆవరణంలోఉన్నవిద్యుత్ కనెక్షన్ సరఫరా విభాగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు బాలచంద్ర,భారత్ యాదవ్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటపతి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కంబదూరులో అదుపుతప్పి మినీ లారీ బోల్తా

కంబదూరు డిసెంబర్16, ప్రభాతవార్త

కంబదూరు మండలం ములకనూరు గ్రామ సమీ పంలో మంగళవారం రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. మినీ లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో బోల్తా పడింది.అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీ కొట్టిన దృశ్యం

అన్నదానం చేసిన అరుణాచల్ రెడ్డి

హిందూపురం డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఆహారం వడ్డిస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు అరుణాచల్ రెడ్డి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాన కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణాచల్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో దీక్షలో ఉన్న మాలాధారణ అయ్యప్పలకు భిక్ష అందించడం అదృష్టంగా పేర్కొన్నారు. నిరంతరంగా ప్రతి ఏటా అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం ఈ ఆలయంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో గురుస్వాములు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవలో జనసేన నాయకులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త

మహేష్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

మండలంలోని కిరికేర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో జనసేన నాయకులు మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తులకు మధ్యాహ్నం భిక్ష అన్న సంతర్పణ తో పాటు రాత్రి అల్పాహారం కూడా మహేష్ ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ పెద్దలు మహేష్ దంపతులకు స్వామివారి ఆశీర్వాదాలు అందజేసి సత్కరించారు. అయ్యప్పలకు సేవ చేయడం తనకు దేవుడు ఇచ్చిన అవకాశంగా ఆయన పేర్కొన్నారు.

కళ్యాణదుర్గం డివిజనల్ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ విజేత బ్రహ్మసముద్రం

క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టు (బ్రహ్మసముద్రం)

బెలుగుప్ప, డిసెంబర్ 16 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలం, ఎర్రగుడి క్రీడా మైదానంలో కళ్యాణదుర్గం డివిజనల్ క్రికెట్ ఫైనల్స్ మంగళవారం నిర్వహించారు. బ్రహ్మసముద్రం మండలం, కనేకల్ మండలంల మధ్య మంగళవారం ఫైనల్స్ మ్యాచ్ జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్రహ్మసముద్రం మండలం బ్యాటింగ్ చేపట్టి నిర్ణీత 15 ఓవర్లలో 124/5 బ్రహ్మసముద్రం మండలం క్రీడాకారుడు మహేష్ అత్యధికంగా 48 బాల్స్‌కు 81 పరుగులు చేశాడు. తర్వాత బ్యాటింగ్ చేపట్టిన కనేకల్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 108/8 చేసింది. 16రన్‌లతో బ్రహ్మసముద్రం మండలం జట్టు విజయం సాధించి ఈనెల 22 23 తేదీలలో అనంతపురంలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ముగింపు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఇఓ పాటిల్ మల్లారెడ్డి, ఎంఈఓ-2 గుత్తి హరికృష్ణ, డి.హిరేహాల్ ఎంఈఓ-1 వేణుగోపాల్, ఎంఈఓ-2 భవాని శంకర్, కనేకల్ కే గోపాల్ రెడ్డి కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ శ్రీ మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులకు చక్కటి అవకాశాన్ని కల్పించిందని ఈ సదవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మారుమూల ప్రాంతంలో ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేని ప్రాంతంలో కూడా ఇన్ని జట్లు వచ్చి ఇక్కడ పాల్గొనడం ఎర్రగుడి గ్రామానికి విశేషమని ఈ క్రీడా మైదానాన్ని ఇంత చక్కగా తీర్చిదిద్దిన ఎర్రగుడివాసులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నమెంట్‌కు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విజయం సాధించిన బ్రహ్మసముద్రం మండలం జట్టుకు మెడల్స్ తోపాటు విన్నర్స్ కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు గంగాధర్, శ్రీనివాసరెడ్డి, సిద్దన్న, శివకేశవులు తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

గేటు ముందు ఉన్న రాగి పిండి ప్యాకెట్లు ఓడిసివే

సమగ్ర విచారణ జరిపి నిర్ధారించిన సూపర్వైజర్ నాగరాణి

గోరంట్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఇంటి ముందు ఉన్న ప్యాకెట్లు

గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ వెనుక ప్రాంతంలో నివాసం ఉండే శభానా ఇంటి గేటు వద్ద పడి నాలుగు రాగి పిండి కేజీ ప్యాకెట్లు గత నెలరోజుల క్రితం ఓడిసి మండల కేంద్రం లోని తమ అక్క ఇంటి వద్ద నుంచి తెచ్చినవని విచారణలో తేలింది. పట్టణంలోని షిరిడి సాయి కాలనీ ప్రాంతంలో ఇంటిముందు గల కుడితి నీటి డబ్బా వద్ద నాలుగు రాగి పిండి ప్యాకెట్లు పడి ఉన్న సంఘటన

లికిత పూర్వకంగా రాసిస్తున్న ఇంటి యజమానురాలు

చర్చినియాంసంగా మరి ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో హుటా హుటిన ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆ ప్రాంత అంగన్వాడి కార్యకర్తలతో విచారణ వేగవంతం చేశారు.ఈ నేపథ్యంలో ఇంటి యజమానురాలు షబానా వివరణ ఇస్తూ ఒడిసి మండల కేంద్రంలో తన అక్క రేష్మ నివాసము ఉందని ఆమెకి నెలకు రెండు ప్యాకెట్ల చొప్పున రెండు నెలలకు నాలుగు ప్యాకెట్లు అంగన్వాడి సెంటర్ ద్వారా తీసుకున్న వాటిని అయితే నా సొంత అవసరం మాకు నెలరోజుల క్రితం పంపిందని అయితే నేను సకాలంలో వాడకపోవడంతో ఆ ప్యాకెట్లు వాసన వస్తున్నాయన్న అనుమానంతో వాటిని బయటపెట్టిన సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారని ఈ మండలంలో కానీ ఈ ప్రాంత అంగన్వాడీ సెంటర్లో కానీ అవి తీసుకోలేదని విచారణకు వెళ్లిన సూపర్వైజర్ కు ఆ ఇంటి మహిళ షబానా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చింది.ఈ సంఘటనపై సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం అవాస్తవమని కొందరికి వాస్తవ విషయాలు అవగాహన లేక ప్రచారం చేశారని విచారణలో వాస్త విషయాలు వెలుగు చూసాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ బలోపేతం చేయాలి

డి.హిరెహాళ్ డిసెంబర్ 16 ప్రభాతవార్త

అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్

శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసును బలోపేతంచేసి గ్రామీణ ప్రాంతాల్లో గట్టినిగా ఉంచాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ స్థానిక పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. మంగళవారం ఆయన అనంతపురం జిల్లా కర్ణాటక సరిహద్దులోని డి. హిరెహాళ్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీచేసి స్టేషన్ లోని పరిపాలనా వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన పెండింగ్ కేసుల వివరాలు, కోర్టు సంబంధిత కేసులు ఏ స్థాయిలో ఉన్నాయన్న వివరాలు, ఎఫ్ఐఆర్‌లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత వంటి అంశాలను ఎస్పీ ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ, విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీసు శాఖపై విశ్వాసం పెంపుందేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచనలు చేశారు. నేరాల నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో అసాంఘిక కార్యకలాపాల కట్టడి, గంజాయి అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. బాల్య వివాహాలు నిరోధించడం, మహిళల భద్రతకు సంబంధించి అమలులో ఉన్న చట్టాలు, శక్తి యాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావివ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మండల కేంద్రంలో 150ఎ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పోలీస్ స్టేషను మరో చోటుకు మార్చాల్సిన అవసరం ఉన్నందున పోలీస్ స్టేషన్ మార్చే విషయమై డి.ఎస్.పి, సీఐ, స్థానిక ఎస్సై లతో ఎస్పీ చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీరవిబాబు, ఎస్పీసి.సి ఆంజనేయప్రసాద్, సి.ఐ వెంకటరమణ, ఎస్సై గురునాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపిఎస్

ఘనంగా మంత్రి భర్త వెంకటేశ్వరరావు జన్మదినం

శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నాయకులు

పెనుకొండ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)

మంత్రి భర్త వెంకటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

టిడిపి నాయకులు మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు జన్మదిన పట్టణంలోనీ తన ఇంటివద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మంత్రి భర్త వెంకటేశ్వర రావుకి పూలమాలలు వేసి, పుష్పగుచ్చములు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, సోమందపల్లి నీరుగంటి చంద్ర , బెలాల చెరువు చంద్ర,పరిగి సర్పంచ్ లక్ష్మీదేవి భర్త శివశంకర్, సిగుపల్లి నాగప్ప, టిడిపి నాయకులు రోద్దం హరీష్, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, అనసూయమ్మ, లక్ష్మీదేవి, జనసేన నాయకురాలు శ్రీదేవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా లోక రక్షకుడు జన్మదిన వేడుకలు

గుమ్మఘట్ట డిసెంబర్ 16 ప్రభాత వార్త

గుమ్మఘట్ట మండలంలోని బిటి ప్రాజెక్ట్ గ్రామంలో క్యాథలిక్స్ చర్చ్ లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకల్లో కాలవ భరత్ టిడిపి నాయకులు పాల్గొన్నారు రాయదుర్గం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కుమారుడు కాలవ భరత్ బిటి ప్రాజెక్ట్ గ్రామంలో క్యాథలిక్ చర్చి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు క్రిస్మస్ వేడుకల్లో కాలవ భరత్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ను పాటలతో ప్రార్థనతో స్మరిస్తూ సమస్త మానవాళికి శాంతి, ప్రేమ కరుణ అందించిన యేసుక్రీస్తు సేవలో మెలగాలని తెలిపి క్రైస్తవ సోదర సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం యువ నేత కాలవ భరత్ కి బిషప్ శాలువా పులమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, వీరపురం సర్పంచ్ నాగరాజు, డిలర్ సత్యనారాయణ, బెలోదు సంజీవ మంతర్ బిషప్ షరోన్,ఆంటోనీ,, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి చిన్నకృష్ణ బెస్త మూర్తి ఎస్సి సెల్ జిల్లా అధికార ప్రతినిధి అంజి,బెస్త సూరి,శర్మన్ వలి నాగన్న, తదితర క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు

గుడిబండలో నేడు గ్రామ సభ

గుడిబండ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

సర్పంచ్ కరుణాకర్ గౌడ్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు బుధవారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 12 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గత గ్రామ సభ తీర్మానాల సమీక్ష, గ్రామాభివృద్ధి పనుల వివరాలపై చర్చ, గ్రామపంచాయతీ విభజన, తాగునీరు, పారిశుద్ధం, వీధి దీపాల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనుల అమలు, తదితర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామ సభ జరుగుతుందని, కావున పాలకవర్గ సభ్యులు, ఎంపిటిసి సభ్యులు,పంచాయతీ ప్రజలు పాల్గొని పంచాయతీ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

సచివాలయ భవనం మంజూరు చేసినందుకు హర్షం

అగళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామనపల్లి పంచాయితీకి ఎన్నిరోజులు పంచాయితీ సచివాలయ కార్యాలయం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. దానిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, ఎంఎల్ఎ ఎంఎస్.రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో సహకారంతో 32 లక్షలతో ఓ పంచాయితీ సచివాలయ భవనాన్ని ఏర్పాటు చేయడం, భూమి పూజ చేయడంపై సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్‌వి చలపతి, ఎంపిపి రేణుకా కామరాజు, ప్రకాష్, మంజునాథ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమంలోల దూసుకుపోతోందని ఈ సందర్భంగా తెలిపారు.

విద్యుత్తు వినియోగాన్ని పొదుపు చేసి భావితరాలకు వెలుగులు ఇవ్వాలి

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం డిసెంబర్ 16 ప్రభాతవార్త:

ఇంధన పొదుపు పాటించి భవిష్యత్తు అవసరాలకు ఇంధన కొరతలు రాకుండా వినియోగదారులు బాధ్యత వహించాలని, అంతేకాకుండా విద్యుత్ వినియోగంలో వినియోగదారులు బాధ్యతగా వ్యవహరించాలని విద్యుత్ పొదుపు చేసి భావితరాల జీవితాలలో వెలుగులు నింపేలా సహకరించాలని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా స్థానిక విద్యుత్ భవన్ నుండి వారోత్సవాల ర్యాలీని డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో విద్యుత్ పొదుపు భావితరాలకు వెలుగు ఇందన కొరతను నివారించండంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన కూడలి టీ సర్కిల్ వద్ద దిద్దులు ఇంజనీర్ రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ పెరుగుతున్న అవసరాలకు ఉత్పత్తి అవుతున్న విద్యుత్ సరిపోవడం లేదని, విద్యుత్ వినియోగాన్ని పొదుపు చేసి భావితరాల భవిష్యత్తుకు వెలుగులు నింపేలా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అవసరం లేని సందర్భంలో విద్యుత్ వినియోగాన్ని మధుపు చేయాలని సూచించారు. పేర్కొన్నారు. బ్యాటరీ వినియోగంతో నడిచే వాహనాల ఉపయోగం వల్ల పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ డివిజన్ ఇంజనీర్లు చంద్రశేఖర్ రెడ్డి సోమశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్లు గంగాధర్, జయకృష్ణ, భరత్, రఘు బాలచందర్ విద్యుత్ శాఖ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన పంటల పై రైతులకు అవగాహన..

అగ్రికల్చర్ విద్యార్థులు మూడు నెలలపాటు రైతులపై అధ్యయనం

ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు దృశ్యం

కొత్తచెరువు డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఉద్యాన పంటలు మామిడి చీని తదితర పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై కోఆర్డినేటర్ ఏరువాక కేంద్రం పుట్టపర్తి డాక్టర్ కె రామసుబ్బయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య ఏవో సతీష్ బాబు రైతులకు అవగాహన కల్పించారు. కొత్తచెరువు మండల పరిధిలోని చిన్న రాజు పల్లి, బైరాపురం తదితర గ్రామాల్లో ఉద్యాన పంటల యాజమాన్యం, పురుగు మందుల వాడడం , వాటి నివారనో పాయాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు పంట కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటలకు వినియోగించే వివిధ రకాల పోషకాలు గురించి తెలియజేశారు , పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు భూసార పరీక్ష ఎరువులు యాజమాన్య పంటల గురించి వివరించారు అలాగే వేరుశనగ రకాలు కదిరి 6, విశిష్ట లేపాక్షి తదితర రకాలను సాగు చేసుకోవాలన్నారు, తాడిపత్రి జెసి దివాకర్ రెడ్డి అగ్రికల్చర్ కాలేజ్ కి చెందిన 13 మంది విద్యార్థులు బైరాపురం గ్రామంలోనే మూడు నెలలు పాటు ఉండి రైతుల వ్యవసాయంలో ఎదుర్కొనే కష్టనష్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు వ్యాయామ ఉపాధ్యాయులు రాము, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ పోలీసు స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్

నేరాల అదుపు పురోగతిపై సమీక్ష రికార్డుల పరిశీలన

కళ్యాణదుర్గం డిసెంబర్ 16 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ప్రాపర్టీ అఫెన్సెస్, రికవరీశాతం, గ్రేవ్ యూ.ఐ, రోడ్డు ప్రమాద

యేసు క్రీస్తు జననం శాంతికి సంకేతం. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసుప్రభు.. ముఖ్య ప్రసంగీకులు అబ్రహం, అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

యేసుప్రభువులోకరక్షకుడుపాపవియోచన కొరకు దేవుడు మని షిగా పుట్టాడం, యేసు క్రీస్తు జననం శాంతికి సంకేతం ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభు అని ముఖ్య ప్రసంగీకులు అబ్రహం, జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామంలో గల యేసు కృపా మందిరం వద్ద జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకు లుగా అబ్రహం ఆనంద్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రభు పు లోక రక్షకుడు లోకంలో వేయు పాపములు వియోదన కొరకు దేవు డు మనిషిగా పుట్టి మానవులు చేయు పాపములను భరించి మానవజాతి రక్షణగా ఉండి నిత్య జీవనం కలుగచేయటం జరుగుతుండన్నారు. ప్రతి సంవ త్సరం క్రిస్మస్ కు వారం ముందుగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిం చడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం మంగళవారం జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు ఆధ్వర్య ములో ఫ్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోష మ న్నారు. ఈ వేడుకల సందర్భంగా 250 మంది పేద కుటుం బాలకు దుస్తులు, జిల్లాలోని పేద ప్రజలకు సహాయ సహకా రాలు అందిస్తూ జిల్లా ప్లాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ముందుకు పోతూ సేవ కార్యక మాలు చేయడం ఎంతో సంతో షదాయరమన్నారు. అనంతరం వారు కెక్ కట్ చేసి ఫ్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి 500 మంది పేద ప్రజలకు, పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను అంద జేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్ లాబాన్ పాస్టర్ విజయ్ సింహ, రెవరెండ్ డాక్టర్ బండెల రాజు, ఏవో బైబిల్ మిషన్ గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు రెవరెండ్ జీవ ప్రకాష్, బిషప్ వాసు అనిల్ కాంత్ గుత్తి,పాస్టర్ చెల్లా కిషోర్ చౌదరి, కళ్యాణ్ దుర్గం, పాస్టర్ గిడియోన్ , పాస్టర్ ప్రకాష్ బాబు,పాస్టర్ వీరేష్, సరళా చంద్రశేఖర్ , పాస్టర్ నవీన్ కుమార్ యేసు కృపా మందిరం .దైవజనులు సుందర రాజు గారు బెంగుళూరు, పాస్టర్ పాల్ ఆరోన్, పాస్టర్ డానియల్ హోసన్నా మందిరం ధనుంజయ్ యాదవ్, వై జనార్దన్ రెడ్డి,ఎన్ మధు రాయల్ సామాజి కవేత్త అనంతపురం,రామ సుబ్బారెడ్డి అడిషనల్ డైరెక్టర్ డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, పాస్టర్ విజయ్ భాస్కర్ కడప,పాస్టర్ సుధాకర్ పెనుకొండ, డాక్టర్ పాల్ రవికుమార్,డాక్టర్ విజయకుమార్ అనంతపురం, పాస్టర్ అనిల్ జాషువా తాడిపత్రి, ఆనంద్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు యువజన సంఘం, గోపాల్, ఎమ్మార్పీ ఎస్ నాయకులు, ఎస్తేర్ రాణి, డాక్టర్ కె విజయ్ కుమారి, రెవరెండ్ షాలేమ్ రాజు, రమాదేవి, పాస్టర్ వి పాల్ కిరణ్, తాడిపత్రి, డాక్టర్ పాల్ రవికు మార్, మదనపల్లి, పాస్టర్ పాల్ కిషోర్ నంద్యాల, పాస్టర్ విజయభాస్కర్, పెనుగొండ పాస్టర్ ఫెలోషిప్ సుధాకర్, ఆంధ్రూస్ బిషప్ ఫిలిం, పుట్టపర్తి రెవరెండ్ నిత్యానందం తదితరులు.

మాట్లాడుతున్న నెహెమ్యా రెడ్డి వారి నాగరాజు.

జాతీయ అండర్-19 పెన్సింగ్ పోటీలకు పలువురు జిల్లా క్రీడాకారులు ఎంపిక

జాతీయ జట్టుకు ఎంపికైన పెన్సింగ్ క్రీడా కారులు

అనంతపురం సిటీ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో జరగనున్న అండర -19 పెన్సింగ్ క్రీడా పోటీలకు జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 పెన్సింగ్ క్రీడా పోటీలలో జిల్లా క్రీడాకారులు ప్రతిభను కనబర్చి జాతీయ జట్టుకు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శ్రీనివాసులు, జిల్లా పెన్సింగ్ అసోషి యేషన్ సెక్రెటరీ మురళీ కృష్ణలు పేర్కొన్నారు. జాతీయ జట్టుకు ఎంపికైన గీతిక, చేతన లిఖిత, నవనీత్‌లను పలువురు అభినందించారు.

జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రీ క్రిస్మస్ వేడుకలు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

అనంతపురం డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలోమంగళ "వారము అసోసియేషన్ ఫ్రీ క్రిస్మస్" యేసు కృపా మందిరం మైదానంలో గంట లకు అసోసియేషన్ సభ్యులు గారి ప్రార్థనతో ప్రారంభించబడింది దైవ సేవకులు పాటలు పాడి దేవుని స్తుతించారు. ప్రత్యేక ఆహ్వానితులు సిస్టర్ కీర్తన సిస్టర్ సంకీర్తన దేవుని ఆరాధించారు, ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ అబ్రహాము అన్న గారు గోరంట్ల గుంటూరు ప్రీ క్రిస్మస్ " నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదనకలుగుచున్నది. క్రీస్తు మన కొరకు మనలో జీవించుటకు ఈ లోకమునకు వచ్చెనని, తద్వారా మనమందరము ఆశీర్వదింపబడ్డామని, క్రీస్తు స్వరూప్యంలోకి మనం మార్చబడాలని క్రీస్తును గూర్చి మనము ఇతరులకు మన జీవితాల ద్వారా తెలియపరచాలని, మానవజాతి కొరకు దేవుడు మానవునిగా ఈ లోకానికి వచ్చి ఒక మాదిరి కరమైన జీవితం జీవించి మానవుల కొరకు ప్రాణం పెట్టి చనిపోయారని ఆయన చెప్పిన విధముగా త్వరలో తిరిగి రానయున్నాడని ఆయనను ఎదుర్కొనుటకు మనము సిద్ధపడుతూ ఇతరులను సిద్ధపరచాలని, దేవుడు మనిషిగా భూలోకానికి రావడమే క్రిస్మస్ బహుమతి అని బోధించారు. తదనంతరం అతిథులు శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ అబ్రహాము శుభాకాంక్షలు తెలియజేసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. తదనంతరం ముఖ్య అతిథి చేతులమీదుగా 200 మంది అసోసియేషన్ సభ్యులకు క్రిస్మస్ కానుకగా 1000/ రూ. ఆర్థిక సహాయం సూట్ కేస్ అందజేశారు. 200 మంది పేద ప్రజలకు నూతన వస్త్రములు బహుకరించారు. ఎన్ మధు రాయల్ సామాజికవేత్త, తెలుగుదేశం నాయకుడు 65 మంది పేద ప్రజలకు నూతన వస్త్రములు బహుకరించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్. జహంగీర్ జాషువా, పాస్టర్ లాబాన్ , పాస్టర్ విజయ్ సింహ రెవరెండ్ డాక్టర్ బండెల రాజు, ఏవో బైబిల్ మిషన్ గౌరవ అధ్యక్షులు గౌరవ సలహాదారులు రెవరెండ్ జీవ ప్రకాష్, బిషప్ వాసు అనిల్ కాంత్ గుత్తి ,పాస్టర్ చెల్లా కిషోర్ చౌదరి, కళ్యాణ్ దుర్గం, పాస్టర్ గిడియోన్ , పాస్టర్ ప్రకాష్ బాబు ,పా స్టర్ వీరేష్, సరళా చంద్రశేఖర్ , పాస్టర్ నవీన్ కుమార్ యేసు కృపా మందిరం,దైవజనులు సుందర రాజు, బెంగుళూరు, పాస్టర్ పాల్ ఆరోన్, పాస్టర్ డానియల్ హోసన్నా మందిరం ధనుంజయ్ యాదవ్ వైయస్సార్సీపి నాయకులు అనంతపురం, వై జనార్దన్ రెడ్డి కాట్నే కాలువ, ఎన్ మధు రాయల్ సామాజికవేత్త అనంతపురం, రామ సుబ్బారెడ్డి, అడిషనల్ డైరెక్టర్ డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, పాస్టర్ విజయ్ భాస్కర్ కడప,పాస్టర్ సుధాకర్, పెనుకొండ, డాక్టర్ పాల్ రవికుమార్,డాక్టర్ విజయకుమార్ అనంతపురం, పాస్టర్ అనిల్ జాషువా, తాడిపత్రి, శ్రీ ఆనంద్ రెడ్డి, జాతీయ అధ్యక్షులు యువజన సంఘం, గోపాల్ ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్తేర్ రాణి ఏ టి ఓ అనంతపురం, డాక్టర్ కె విజయ్ కుమారి, రెవరెండ్ షాలేమ్ రాజు, రమాదేవి సెక్రటరీ జిల్లా గ్రంథాలయం, పాస్టర్ వి పాల్ కిరణ్, తాడిపత్రి, డాక్టర్ పాల్ రవికుమార్, మదనపల్లి, డాక్టర్ డేవిడ్ సెల్వన్ రాజ్ పాస్టర్ పాల్ కిషోర్ నంద్యాల, పాస్టర్ విజయ భాస్కర్, పెనుగొండ పాస్టర్ ఫెలోషిప్ సుధాకర్ , ఆంధ్రూస్ , బిషప్ ఫిలిం పుట్టపర్తి ,రెవరెండ్ నిత్యానందం , అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మార్క్, ప్రార్థించగా ముఖ్య అతిథులు అబ్రహం ఆశీర్వాద ప్రార్థన జరిగించారు. తదనంతరం గౌరవ అతిథులను మూమెంటో శాలువాతో సత్కరించారు. ప్రేమ విందుతో కార్యక్రమము ముగించారు.

పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులందరికీ యూరియా డిఏపి అందుబాటులో ఉంచుతాం

అనంతపురం రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :అనంత రూరల్ మండలంలోని రైతులందరికీ యూరియా డిఏపిని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతా మని ఏవో వెంకట కుమార్ తెలిపారు. మంగళ వారం కందుకూరు మరియు జంగాలపల్లి రైతు సేవ కేంద్ర పరిధిలో పోలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఏ వెంకట్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మీ గ్రామంలో ఏఏ పంటలు వేయడం జరిగింది అని రైతులను మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట్ కుమార్ విచారించి ఆ పంటలకు తగిన సస్యరక్షణ చర్యలను తెలియజే శారు. అలాగే మొక్కజొన్న పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందని కావున రైతులకు యూరియా మరియు డిఏపి ఎరువులను ప్రతి రైతుసేవ కేంద్రంలో అందుబాటులో ఉంచుతామని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ఆ గ్రామంలోని రైతులు ప్రతి పంటకు మద్దతు ధరలు ప్రభుత్వం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరారు. అందుకు మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మద్దతు ధర ఇచ్చే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుం దన్నారు. జిప్సం అందుబాటులో ఉన్నది కాబట్టి కావలసిన ప్రతి రైతు తీసుకోవాల్సిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, బ్యాల్ల మురళీకృష్ణ గ్రామ రెవెన్యూ అధికారి రైతు సేవా కేంద్ర సిబ్బంది మల్లికార్జున మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం.

రబీలో వేరుశెనగ కాయలు కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాల్లో పేర్ల నమోదు చేసుకోవాలి

తలుపుల,డిసెంబర్16, ప్రభాతవార్త:

రబీలో వేరుశనగ పంటను పండించే రైతులకు సబ్సిడీపై వేరుశనగ కాయలను అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నాగమ సూదన్ తెలిపారు. రబీ సీజన్లో బోర్లు, బావులు కింద వేరుశనగ పంట సాగు చేయదలుచుకున్న రైతులకు సబ్సిడీ ధరలతో వేరుశనగ కాయలు అందజేస్తు న్నట్లు మంగళవారం మండల వ్యవసాయ అధికారి శ్రీ పి. నాగమధు సూదన్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ బోర్లు, బావులు కింద వేరుశనగ పంట సాగు చేయదలుచు కున్న మండల రైతులు ముందుగా రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించు కోవాల్సిందిగా సూచించారు. ఇందుకు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, కరెంట్ బిల్లు, ఫోన్ నెంబర్ తీసుకెళ్లి రైతు సేవ కేంద్రాల్లో రైతులు తమ పేర్లు నమోదు చేయించు కోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి సూచిం చారు. ఒక్కో వేరుశనగ బస్తా రైతు వాటా 1656/- రూపాయలు చొ ప్పున ప్రభుత్వం నిర్ణయించినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

నాగ మధు సూదన్

పారిశుద్ధ్య పనులును పరిశీలించిన ఎంపిడిఓ లక్ష్మినరసింహా

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ లక్ష్మినరసింహా

ఆత్మకూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తలుపూరు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనుల ను ఎంపిడిఓ లక్ష్మినరసింహా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గ్రామంలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తూ,పారిశుద్ధ్య కార్మికులకు గ్రామంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని,ఎప్పుటి కప్పుడు మురికి కాలువల్లో పూడికితీత పనులు నిర్వహిం చాలని తెలిపారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిం చాల న్నారు. గ్రామం నందు తాగునీరు సరఫరా గురించి,గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి గురించి ఆరాధీచారు. అనంతరం గ్రామంలో గల హైస్కూల్‌ను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న నూరు రోజుల పరీక్షా ప్రణాళిక అమలును,వారికి వచ్చిన మార్కులను పరిశీలించి ఇంకా శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మగ్బుల్ భాషా,వీఆర్ఓ సుధాకర్‌రెడ్డి,హైస్కూల్ హెడ్‌మాష్టర్ సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి. డాన్స్ పోటీలకు, వికాస్ విద్యార్థులు 13 మంది ఎంపిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

జాతీయస్థాయి డాన్స్ పోటీలకు స్థానిక శ్రీ వికాస్ పాఠశాల విద్యార్థులు 13 మంది ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఆదివారము. ఆర్.డి.టి. స్టేడియంలో జరిగిన వెస్ట్రన్, జానపద విభాగాలలో శ్రీవికాస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంతో పాటు మెడల్స్, మెమెంటోలు సాధించినందుకు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు, వైష్ణవి, జ్ఞాన సంహిత రెడ్డి, కార్తీక, హేమల్ సాయి, కుష శ్రీ, సల్మా అంజుమ్, సుహానా, షణ్ముఖ ప్రియ, ధనుశ్య, గ్రీష్మ, అబ్దుల్ రెహాన్, ప్రియాంక, హేమలతలను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ జలీల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్యాన్స్ పోటీలకు ఎంపికైన వికాస్ విద్యార్థులు

రజకులకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలి

రాప్తాడు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

రజకులకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం రాప్తాడు మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని, ఇప్పటికే ఇస్త్రీ పెట్టెలు పొందిన రజకులకు ఉచిత విద్యుత్ పథకం వర్తింపజ

04ATP16_04ATP16.qxd 16-12-2025 PM 10:50 Page 1

భక్తిశ్రద్ధలతో మంత్రి క్యాంపు కార్యాలయంలో అయ్యప్ప స్వామి పడిపూజ

పూజలు నిర్వహించిన మంత్రి సవితమ్మ దంపతులు - భారీ ఎత్తున పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులు

అయ్యప్ప స్వామి దేవాలయానికి ఆర్చ్,డైనింగ్ హాల్ నిర్మిస్తా మంత్రి సవిత హామీ

పెనుకొండ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పెనుకొండ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణతో గురుస్వాములు మోహన్, గోపి లు భక్తిశ్రద్ధలతో మంత్రి సవితమ్మ దంపతులతో పూజలు చేయించారు. అయ్యప్ప స్వామి మాల ధరి ంచిన భక్తులు అయ్యప్ప స్వామిని స్తుతిస్తూ భజనలు చేశారు. మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా గత 20 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం మంత్రి తన నివాసం నందు అయ్యప్ప స్వామి పడిపూజ చేయించడం ఆనవాయితీగా జరుగుతోంది. అయితే గత సంవత్సరం నుండి మంత్రి హోదాలో అయ్యప్పస్వామి పూజలు నిర్వహిస్తుండడంతో పూజకు హాజరయ్యే అయ్యప్ప స్వామి భక్తుల సంఖ్య పెరగడం, టిడిపి నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన డంతో పాటు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొననుండడంతో పూజా కార్యక్రమాల్ని క్యాంపు కార్యాలయం లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా కుటుంబం పై అయ్యప్ప స్వామి కృప కటాక్షం ఉందని, అయ్యప్ప స్వామి భక్తుల ఆశీర్వాదం ఉందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయంకు ఆర్చి నిర్మాణంతోపాటు, డైనింగ్ హాల్ నిర్మాణం చేపడతానని తెలిపారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదములు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట రమణ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పెనుకొండ పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీరాములు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మండల కన్వీనర్లు ఈశ్వర్ ప్రసాద్, వెంకటేశులు, బాలకృష్ణ చౌదరి, పాలసముద్రం సింగల్ విండో చైర్ పర్సన్ బెలాల చెరువు చంద్ర, రావుద్దం సింగల్ విండో చైర్పర్సన్ వీరాంజనే యులు,టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి,త్రివేంద్ర ,హైకోర్టు న్యాయవాది అనిత, న్యాయవాది శ్రీరాములు, టిడిపి మహిళా నాయకురాళ్లు చంద్రకాంతమ్మ, అనసూయమ్మ, బి టి ఆర్ కాలనీ లక్ష్మీదేవి, పరిగి బేబీ, జనసేన మహిళా నాయకురాలు శ్రీదేవి, అయ్యప్ప స్వామి భక్తులు,మెప్మా ఆర్ పి లు, టిడిపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పూజల్లో మంత్రి సవిత దంపతులు

అయ్యప్ప స్వామి పూజల్లో మంత్రి సవిత దంపతులు

రైల్వే పెన్షనర్ల సంక్షేమమే ముఖ్యం

రైల్వే రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం.. డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్ రైల్వే : డిసెంబర్ 16 ప్రభాతవార్త

గుంతకల్ రైల్వే డివిజన్‌లో రైల్వే ఇన్స్టిట్యూట్ నందు నిర్వహించిన పెన్షన్ అదాలత్ సభలో గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్ర గుప్తా మరియు ఏడిఆర్ఎం యు.సుధాకర్ మరియు మెడికల్, ఫైనాన్స్, పర్సనల్ విభాగాల అధికారులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ పెన్షన్ అదాలత్ అనేది ప్రభుత్వము ప్రారంభించిన ఒక ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ. ఇది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మరియు వారి కుటుంబాల పెన్షన్‌కు సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి అదనపు , వేగవంతమైన వేదికను అందిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా సమస్య లను అక్కడికక్కడే లేదా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించి, పదవీ విరమణ చేసిన వారికి సమయానుకూల న్యాయం మరియు గౌరవాన్ని అందించడమే లక్ష్యం అన్నారు. పెన్షన్ అదాలత్ కేవలం ఫిర్యాదుల పరిష్కారానికే కాకుండా, పెన్షనర్లను విలువైనవారిగా, గౌరవనీయులుగా భావిస్తూ వారికి పూర్తి మద్దతు ఉందని పునరుద్ఘాటించేందుకు నిర్వహించబడిందని తెలిపారు. అన్ని ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుంటామని, పరిష్కారం కాని ఏ సమస్య ఉన్నా ఎలాంటి సంకోచం లేకుండా డివిజన్‌ను సంప్రదించాలని పెన్షనర్లకు గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. ఆరుగురు అత్యంత సీనియర్ పెన్షనర్లను వారి విలువైన సేవలకు గాను సన్మానించారు. కొందరు పెన్షనర్లు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పెన్షన్లను తొందరగా పూర్తి చేయాలని పర్సనల్ బ్రాంచ్‌లో చాలా వరకు పరిష్కారం కావడం లేదని అటువంటి ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని పెన్షన్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిఎఫ్ఎం సందీప్, రైల్వే హాస్పిటల్ సూపర్నెంట్ వేణుగోపాల్ రెడ్డి, డిపిఓ ప్రసాద్ పర్సనల్ బ్రాంచ్ అధికారులు పెన్షనర్లు పాల్గొన్నారు.

పెన్షనర్ల సభలో పాల్గొన్న అధికారులు

ఆక్రమణలు తొలగించి చెరువులు, వాగులు సంరక్షించాలి

జాయింట్ కలెక్టర్ ఎం.మోర్య భరద్వాజ్

శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని అన్ని చెరువులు, వంకలు, వాగుల సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్‌లను సమగ్రంగా సర్వే చేసి గుర్తించాలని, అక్రమ ఆక్రమణలపై నోటీసులు జారీ చేసి వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎం. మోర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో వర్చువల్‌గా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి వాచ్‌డాగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలవనరుల పరిరక్షణే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చెరువులు, వాగులపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు వరదలు, నీటి కొరతకు కారణమవుతాయని పేర్కొంటూ, చట్టపరమైన విధానాల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌ల సరిహద్దులను స్పష్టంగా గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఆక్రమణ దారులకు ముందుగా నోటీసులు సర్వ్ చేసి, సంబంధిత శాఖల సహకారంతో తొలగింపులు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, ఇరిగేషన్ శాఖ ఈఈలు, డీఈఈలు, ఏఈ ఈలు, ఇతర మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

అమిత్‌షా నుంచి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు పిలుపు

ధర్మవరంటౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నుంచి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్‌కు ప్రత్యేక పిలుపు వచ్చినట్టు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు.బుధవారం ఉదయం అమిత్ షాను మంత్రిసత్యకుమార్యాదవ్ కలవనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలు, ముఖ్యంగా ఆరోగ్య, వైద్య, విద్య రంగాల్లో కేంద్ర, రాష్ట్ర సమన్వయంతో అమలు చేయవలసిన పథకాలు, ఆస్పత్రుల అభివృద్ధి, మెడికల్ కాలేజీల బలోపేతం, ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోందన్నారు. మంత్రి తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాదవ్ కూడా కలవనున్నారన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో మంత్రి సత్య కుమార్ యాదవ్ (ఫైల్ ఫోటో)

స్మశానవాటిక ఆక్రమణే లక్ష్యం

యాడికి(తాడిపత్రి), డిసెంబరు 16 ప్రభాతవార్త ః

మనిషి చివరి మజిలీలో అంత్యక్రియలకు నిర్దేశించిన స్మశానవాటికలపై కూడా ఆక్రమణదారులు కన్నేస్తున్నారు. యాడికి పట్టణ నడిబొడ్డున, ప్రధాన రహదారి పక్కనే ఉన్న హిందూ స్మశాన వాటిక కూడా ఇందుకు మినహాయింపు కాదని కొందరు ఆక్రమ ణదారులు నిరూపిస్తున్నారు. స్మశానవాటికకు పక్కనే నివసిస్తున్న కొందరు వ్యక్తులు స్మశాన వాటిక ప్రహరీకి ఎక్కుపెట్టడం పలు విమర్శలకు దారి తీసింది. స్మశాన వాటిక ప్రహరీని ఎందుకు తొలగిస్తున్నారని స్థానికులు కొందరు ప్రశ్నిస్తే తాము కొందరు నాయకులను అడిగి ఈ ప్రహరీని తొలగిస్తున్నామని బాహాటంగా చెప్పడం విడ్డూరంగా ఉంది. స్మశానవాటిక లోపల ఉన్న ట్యాంకు నీటిని పరిశీలించేందుకు మార్గం కోసం ఈ ప్రహరీని తొలగిస్తున్నామంటూ తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేయడం చర్చనీయాంశంగా మారింది. ట్యాంకును నిర్మించి 10 ఏళ్లు దాటుతుంటే ఇప్పుడు ఈ సమాధానం చెప్పడం ఎంత వరకు సమంజసమని, ఈ ఆక్రమణకు పూనుకోవడం వెనుక ఏ నాయకుడున్నాడో తెలియాలని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మేజర్ పంచాయతీ అయిన యాడికిలో శాశ్వత ప్రాతిపదికన ఈవో లేకపోవడంతో ఇలాంటి ఆక్రమణలకు, అనుమతులు లేని నిర్మాణాలకు, అనధికార వ్యక్తుల వసూళ్లకు అడ్డు అదుపూ లేకుండా పోతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్మశానవాటికలకే దిక్కులేకపోతే ఇక గ్రామ కంఠ స్థలాల్లో ఆక్రమణలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా పంచాయతీ అధికారులు యాడికి పంచాయతీపై దృష్టి సారించి శాశ్వత ప్రాతిపదికన ఈవోను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

హిందూ స్మశానవాటిక ప్రహరీని తొలగిస్తున్న దృశ్యం

గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

: గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

కదిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసింహ స్వామి, శ్రీవారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షిణలు మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్నటు వంటి కుమ్మర వాండ్లపల్లి గ్రామంలో కొండలలో లక్ష్మినరసింహుడుగా వెలిశాడని, ఈ ప్రాంతంలో మొదటి పాదం మోపారని, ఖాద్రిపురాణంలో పేర్కొన్నట్లు భక్తులు తెలిపారు. ఈ క్షేత్రంలో ప్రజలు సమేతంగా దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంతటి మహత్తరం కలిగి స్తోత్రాద్రికి తెలుగు రాష్ట్రాల నుంచి కాక కర్ణాటక రాష్ట్రం నుంచి ప్రతి నెల స్వాతి నక్షత్రం రోజున పెద్ద ఎత్తున గోవింద నామస్మరణతో, హరికీర్తనలతో అర్చకులు స్తోత్రాద్రికి ప్రత్యేక హారతి ఇచ్చిన అనంతరం గిరి ప్రదక్షిణలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ అర్చకులు శ్రీవారి ప్రసాదాన్ని, ఖాద్రి లక్ష్మినరసింహస్వామి సేవా సమితి సభ్యులు మంచి నీరు, మజ్జిగ పాకెట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ శంకర్, బైక్ శ్రీనివాసులు, సిద్ద నారాయణ, జయచంద్ర, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలిపిన వివరాల మేరకు ఆలయంలో 70 రోజులకుగాను రూ. 1,17,44,339నగదు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ 24 డాలర్లు, ఎమన్ 2 డియాల్, కెనడా డాలర్స్ 10, శ్రీలంక 100, 23 గ్రాములు బంగారు, 753 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ నిర్వాహణ అధికారి శ్రీనివాస్‌రెడ్డి హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారిగా దేవాదాయ శాఖ జిల్లా అధికారి నరసింహరాజు, ఈ కార్యక్రమంలో కెనరాబ్యాంకు మేనేజర్, బ్యాంకు సిబ్బంది, వివిధ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నేడు స్వామివారి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ : .ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రిఇ లక్ష్మినరసింహస్వామి నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ (2026) నేడు బుధవారం ఆలయంలో ఉదయం 9 :00 గంటలకు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ క ఆర్యనిర్వహణ అధికారి వెండి దండు శ్రీనివాసౌరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

శ్రీవారి హుండీ లెక్కింపు

కదిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్ఖాద్రి లక్ష్మినరసిం హస్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు ఆయన కార్యనిర్వహణ అధికారి వెండి దండు శ్రీనివాఆస్‌రెడ్డి తెలిపారు. ఆలయ ఉప కమిషనర్

హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

బిజెవైఎం జిల్లా అధ్యక్షులుగా తేజేశ్వర్‌రెడ్డి నియామకం

అనంతపురం సిటీ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

బిజెపి యువమోర్చ జిల్లా అధ్యక్షులుగా శివ తేజేశ్వర్‌రెడ్డిని నియమించారు. జిల్లా బిజెపి కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, యువమోర్చ జిల్లా అధ్యక్షులుగా శివ తేజేశ్వర్‌రెడ్డిని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు అందించారు. ఏబివిపిలో ప్రస్తానాన్ని ప్రారంభించిన శివ తేజశ్వర్‌రెడ్డి విద్యార్థుల సమస్యల సాధన కోసం అనేక పోరాటాలను గుర్తించి యువ మోర్చ జిల్లా అధ్యక్షులుగా పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెవైఎం అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వంతోపాటు జిల్లా అధ్యక్షులు రాజేష్, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌రెడ్డిలకు అవకాశం కల్పిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

బిజెవైఎం జిల్లా అధ్యక్షునికి ఉత్తర్వులు అందిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

శీతకాలం చలిలో పెరుగుతున్న హార్ట్ ఎటాక్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మూడే సందీప్ కిమ్స్ సవీర

అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

శీతాకాలంలో హార్ట్ ఎటాక్ ప్రమాదం నిజంగా కొంచెం ఎక్కువగా ఉంటుంది. శీతకాలంలో శరీరంలో సింపాతటిక్ యాక్టివిటీ అధికంగా ఉండటం వలన రక్తనాళాలు కుదించుకుపోవడం, రక్తపోటు పెరగడం, ఉదయం వేళల్లో శరీరంపై ఒక్కసారిగా ఒత్తిడి పడటం వంటి కారణాలతో ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి గుండె జబ్బు ఉన్నవారు వెచ్చటి దుస్తులు వేసుకోవడం, షుగర్ మరియు బిపిని అదుపులో ఉంచుకోవాలి. అధికంగా వ్యాయామం చేయకూడదు, మందులు సమయానికి వాడడం చాలా ముఖ్యం. ఛాతిలో నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి వెళ్లాలి."

డాక్టర్ మూడే సందీప్

శీతాకాలంలో హార్ట్ పేషెంట్లు తీసుకోవాల్సిన ప్రధాన జాగ్రత్తలు ఇవి :

ఉదయం చాలా చలిగా ఉన్నప్పుడు నేరుగా బయటకు వెళ్లకుండా, కొద్ది సేపు ఇంట్లోనే నడక, వ్యాయామం చేసి శరీరాన్ని వార్మ్ చేసి బయటికి వెళ్లాలి. శరీర ఉష్ణోగ్రత స్థిరంగా ఉండే విధంగా చూసుకోవాలి. బీపీ, షుగర్ ఉన్నవారు రక్తపోటు, రక్తంలో గ్లూకోజ్‌ను క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలి; అవసరమైతే డాక్టర్ సలహా మేరకు మందుల డోసులను సర్దుబాటు చేసుకోవాలి. ఫిజికల్ యాక్టివిటీ పూర్తిగా ఆపివేయకుండా, నడక, లైట్ ఎక్సర్‌సైజ్, యోగా లాంటి సాఫ్ట్ యాక్టివిటీలను రోజూ కొనసాగించడం గుండె ఆరోగ్యానికి మంచిది. సిగరెట్, ఆల్కహాల్ వంటివి రక్తనాళాలపై ఎక్కువ హానికరం చూపుతాయి కాబట్టి వీటిని మానేయడం మరింత అవసరం. హార్ట్ ఎటాక్ సూచించే ముఖ్య లక్షణాలు-ఛాతీలో నొప్పి లేదా బరువు, ఎడమ చేతి, దవడ, వెన్నుకు వ్యాపించే నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, చల్లటి చెమటలు, తీవ్రమైన అలసట. ఇటువంటి లక్షణాలు 10-15 నిమిషాలకు మించి ఉంటే ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఎమర్జెన్సీ ఆసుపత్రికి వెళ్లాలి.

శాంత జయరామ్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ప్రారంభం

- ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ నవీన్ (అడ్మినిస్ట్రేటర్)

అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో

నీలకంఠాపురం గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వాతంత్ర్య సమర యోధులు శ్రీరామ రెడ్డి కుటుంబ సభ్యులు ఇటీవలి ప్రారంభించిన డాక్టర్ శాంత జయరామ్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ప్రారంభించామన్నారు. అడ్మినిస్ట్రేటర్ నవీన్, ఇందులో షుగర్ కలవారికి ప్రత్యేక కంటి పరీక్షలు, అన్ని వయసుల వారికి సంపూర్ణ కంటి పరీక్షలు, నల్లగుడ్డు వ్యాధుల చికిత్స, ఫెకో పద్ధతి ద్వారా శుక్లాం శస్త్ర చికిత్స, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు, రెటీనా లేజర్ ఇంజక్షన్లు, పొడిబారిన కళ్ళు చికిత్సకు పూర్తిగా వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. ఇలాంటి సౌకర్యాలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు నవీన్. ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ శాంత జయరామ్ కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ నవీన్, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్సల అనంతరం పేషంట్లతో డాక్టర్ నవీన్

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేతలు

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాచేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రవి భార్య ప్రమీళ మంగళవారం అకాల మరణంతో ఆయన కుటుంబాన్ని మండల టీడీపీ కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, సింగిల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మి నారాయణ మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్, కోయగూర పెద్దన్న, డీలర్ వెంకటనారాయణ, రంగారెడ్డి, విజయ్‌కుమార్, మట్లగొంది రామకృష్ణ, మల్లికార్జునలు పరామర్శించి ధైర్యంగా భరోసా ఇచ్చారు. అనంతరం ప్రమీళ అంతిమ యాత్రలో వారు పాల్గొన్నారు.

ప్రమీళ అంతిమ యాత్రలో టీడీపీ నేతలు

పూజారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

- నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

సోమవారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తున్న పూజారి రమణాచారిని మంగళవారం ఉదయం నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూజారిపై కొందరు అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పూజారికి న్యాయం జరిగే వరకు తాను పూర్తిగా అండగా ఉంటానని, దేవాలయాలపై రాజకీయ ఒత్తిడి ఉండరాదన్నారు. పూజారికి మద్దతుగా హిందూ సంఘాలు, ప్రజా సంఘాలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన తెలిపారు.

పూజారితో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

పూజారికి సంఘీభావం ప్రకటించిన శ్రీనివాసులు నాయక్

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

సోమవారం నుంచి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేస్తున్న పూజారి రమణాచారిని మంగళవారం వైఎస్ఆర్ సిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆల యాలపై రాజకీయాలు తగదని దేవాలయాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పూజారి రమణచారికి న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని శ్రీనివాస్‌నాయక్ పూజారి రమణచారికి హామీ ఇచ్చారు.

పూజారితో శ్రీ నివాసులు నాయక్

నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

కదిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నేడు(బుధవారం) పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ప్రజా ప్రతినిధులు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జ్‌లు, మండల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు అన్ని విభాగాలకు సంబంధించి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

నంబులపూలకుంట తహశీల్దారు కార్యాలయాన్ని పరిశీలించిన జెసి

నంబులపూలకుంట, డిసెంబర్ 16 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మంగళవారం నంబులపూలకుంట తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మండలంలోని వంకమట్టి గ్రామంలో సర్వే నెంబర్ 63లోని భూములను ఎన్‌పికుంట ఏర్పాటు అయిన సోలార్ పార్క్‌ను పరిశీలించారు. జెసి రాకతో కదిరి ఆర్డిఓ, ఎన్‌పికుంట తహశీల్దారు దేవేంద్ర నాయక్, ఎంపిటిసి, అధికారులు పాల్గొన్నారు. భూముల సర్వే, సమస్యలపైన రెవెన్యూ సిబ్బందితో ఆరాతీశారు. అదే విధంగా రికార్డుల గదులను పరిశీలించారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఉబ్బు గంప య్య, సింగమ్మ, నాగలక్ష్మి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకుని శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు నాగలక్ష్మి భౌతిక కాయానికినివాళులు అర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తరిమెల మహేష్, సంజీవరాయుడు, డీలర్ చెన్నప్ప, దండు రామదాసు, బిసి సెల్ నాయకులు బెస్త నారాయణస్వామి, అంగడి రాము, మిడతల రామకృష్ణ, సోమప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, సురేష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్‌కు అనూహ్య స్పందన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్రస్థ